తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
30 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 332
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేడు పదో తరగతి ఫలితాలు

- విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి

తరంగాలు-హైదరాబాద్

తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన అనంతరం టీవీ9 తెలుగు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను

-మిగతా 2 లో



## ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టాయి

- 400 సీట్లలో బీజేపీ విజయం సాధించేలా ముందుకు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆశాభావం

తరంగాలు-హైదరాబాద్,

లోక్ సభ ఎన్నికల వేళ ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు బిజెపిని నిలువరించే ఆలోచనతో జతకట్టార్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తోడుగా ఎంఐఎం పార్టీ కుమ్మక్కై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేస్తారని, హైదరాబాద్?ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారం చేస్తూ తలాతోక లేకుండా వ్యవహరిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కిందస్థాయి నాయకులెవ్వరూ వారి మాటలను నమ్మడం లేదని చెప్పారు. హైదరాబాద్?లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మజ్లిస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో ఓవైసీని గెలిపించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలొచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ బహిరంగంగా చెప్పారన్నారు. తెలంగాణలో అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సైలంట్?గా కనపడుతున్నాయన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తమని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైనట్లు తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశంలో నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

-మిగతా 2 లో




## తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

### బిజెపి నేత తమిళ సై సౌందర్యరాజన్

హైదరాబాద్,ఏప్రిల్ 29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని మాజీ గవర్నర్ తమిళి సై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన తమిళి సై పార్టీ ఆఫీసులో బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. అధిష్టానం

-మిగతా 2 లో

## ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు



- ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు
- బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు
- ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

తరంగాలు-హైదరాబాద్,

ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో

-మిగతా 2 లో



## రాయ్‌బరేలీ కోసం కాంగ్రెస్ వ్యూహాలు

- 24మందితో స్పెషల్ టీమ్ ఏర్పాట
- ప్రియాంకను రంగంలోకి దింపేందుకు రంగం సిద్ధం

తరంగాలు-లక్నో,

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇందుకోసం సర్వశక్తులు ఒడ్డేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను రాయబరేలి నుంచి తొలిసారి ఎన్నికల బరిలోకి దింపేందుకు ముందస్తుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఎలక్షన్ మేనేజిమెంట్ కోసం 'స్పెషల్ 24' టీమ్‌ను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, 24 మంది సభ్యుల ఈ కమిటీలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ ప్రతినిధులు ఉంటారు. ఇందులో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులకు చోటు కల్పించారు. అదనంగా ఐదుగురు కాంగ్రెస్ ప్రముఖలతో ఒక బ్యాకప్ టీమ్ కూడా ఉంటుంది. రాయబరేలిలో ఎన్నికల అంచనాల కోసం ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలుతో పాటు, ఐటీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. రాయబరేలి ఎన్నికల

-మిగతా 2 లో



## విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

- జైపూర్, నాగ్‌పూర్, గోవాలో భద్రత కట్టుదిట్టం

తరంగాలు-న్యూఢిలీ

జైపూర్, నాగ్‌పూర్, గోవాలలోని విమానాశ్రయాలకు సోమవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని, క్షుణ్ణంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని అధికారులు కోరారు. ఇది బూటకపు ఈమెయిల్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈమెయిల్ పంపిన వారిని కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. చాలా విమానాశ్రయాలకు ఇలాంటి ఈమెయిల్‌లు వచ్చిన రెండు రోజుల తర్వాత ఇది బూటకమని తేలింది. గోవాలోని దబోలిమ్ విమానాశ్రయానికి వారి అధికారిక ఈమెయిల్‌కి బెదిరింపు

-మిగతా 2 లో

## ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు



- నిరంతర ప్రజాసేవే లక్ష్యం
- నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు
- ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

తరంగాలు-న్యూఢిల్లీ,

సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో

-మిగతా 2 లో



## కాంగ్రెస్ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరూ వేలుపెట్టలేరు

### మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యల్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కొట్టిపారేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలన్న డిమాండ్ వచ్చిందని.. అయితే దీనికి సోనియా గాంధీ

-మిగతా 2 లో

# నేడు పదో తరగతి ఫలితాలు

(మొదటి తరువాయి)

నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గానూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షలకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభించగా.. ఏప్రిల్ 20 నాటికి మూల్యాంకన ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పది రోజుల్లో రోజుల్లో డీ కోడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన బోర్డు.. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగారాష్ట్ర వ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరయ్యారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ముందుగానే నిర్వహించి, మూల్యాంకనం కూడా త్వరితగతిగానే పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్, టెన్త్ పరీక్షల ఫలితాలు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణలోనూ ఇప్పటికే ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన విద్యాశాఖ మంగళవారం పదో తరగతి ఫలితాలను కూడా ప్రకటించనుంది.

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు



(మొదటి తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ. కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు.

తన దృడ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వితంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

(మొదటి తరువాయి)

ఎక్కడి నుంచి ప్రచారం చేయమంటే.. అక్కడి నుంచి చేస్తానని చెప్పారు. రిజర్వేషన్లు తీసే ప్రసక్తే లేదని.. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆమెకు బీజేపీ నేతలు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన పలువురు బీజేపీ నేతలు వచ్చారు. తెలంగాణలో 10 రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు తమిళి సై. తెలంగాణ గవర్నర్ కు రాజీనామా చేసిన తమిళి సై తమిళనాడులోని చెన్నై (దక్షిణ) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తమిళిసై పోటీ చేశారు. దీనికి మొదటి దశలోనే పోలింగ్ జరిగింది. దీంతో తెలంగాణలో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి వచ్చారు.

# కాంగ్రెస్ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరూ వేలుపెట్టలేరు



(మొదటి తరువాయి)

అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరు వేలు పెట్టినా చూస్తూ ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారం కేటీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నారని ఆరోపించారు పొన్నం. కాగా గ్రామాల్లోకి వస్తోన్న బీజేపీ నేతల్ని రిజర్వేషన్లపై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. రిజర్వేషన్లు రద్దు చేయబోమని చెబుతున్న బీజేపీ నేతలు పెంచుతామని ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.

# ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

(మొదటి తరువాయి)

ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన



వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు.

అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

# విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

మెయిల్ వచ్చింది. దీంతో బాంబ్ స్క్వాడ్ సోదాలు నిర్వహించారు. ఆ తరువాత విమానాశ్రయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. "మేము ఇప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. విమానాశ్రయంలో భద్రతను పెంచాము, అయితే విమాన కార్యకలాపాలు ప్రభావితం కావు" అని విమానాశ్రయ డైరెక్టర్ ధనంజయరావు తెలిపారు. రాజస్థాన్‌లోని జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కూడా ఈ ఉదయం ఈమెయిల్ వచ్చింది. సెర్చ్ ఆపరేషన్ తర్వాత ఇప్పటివరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదు. "కేసులో ప్రమేయం ఉన్న నిందితులను గుర్తించడానికి మేము వివిధ రాష్ట్రాల్లోని మా సహచరులతో మాట్లాడుతున్నాము. నగర పోలీసు సాంకేతిక విభాగం కూడా ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోంది" అని ఒక అధికారి తెలిపారు.

# ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టాయి

(మొదటి తరువాయి)

ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా.. నీతి, నిజాయితీతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలన అందిస్తోందని కొనియాడారు. నరేంద్ర మోదీ అన్ని వర్గాల ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లలో విజయం సాధించేలా ముందుకెళ్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చివరి శ్వాస వరకు పేద ప్రజలకు రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, పేదలకు మరింత మేలు జరగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ కూడా మరింత స్పష్టంగా చెప్పారు. ఆ విషయాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మకూడదని కోరుతున్నానన్నారు.

# అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

-ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు
-ఇరుపార్టీలు ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నారు
-ఎంపీ బండి సంజయ్ కుమార్

తరంగాలు-హైదరాబాద్,

కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా%ో% నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ%ో% అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్ధమా?.."అంటూ సవాల్ విసిరారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే%ో తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే%ో% నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడతా. నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే. 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన. ఆ తరువాత కూడా మళ్లీ డైటరెక్టర్ గా గెలిచిన. 2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసిన గెలిచిన. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన. బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదు%ో అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన

# రాయ్‌బరేలి కోసం కాంగ్రెస్ వ్యూహాలు

(మొదటి తరువాయి)

కోసం సోనియాగాంధీ ఏర్పాటు చేసిన 'స్పెషల్-24' సమన్వయ కమిటీలో ఆమెతో పాటు ఆమె ప్రతినిధులుగా కె.ఎల్.శర్మ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంకజ్ తివారీ, కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు ధీరజ్ శ్రీవాస్తవ, రాయబేరిలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సుశీల్ పసి, హర్జాండ్‌పూర్ మాజీ ఎమ్మెల్యే సురేంద్ర విక్రమ్ సింగ్, సదర్ సీటు మాజీ అభ్యర్థి డాక్టర్ మనీష్ సింగ్ చౌహాన్, సెరెనె అసెంబ్లీ అభ్యర్థి సుధా ద్వివేది, ఊంచహార్ అభ్యర్థి అతుల్ సింగ్, రాయబరేలి నగర్ పాలిక చైర్మన్ శత్రోహన్ సోంకర్, లాల్ గంజ్ నగర్ పంచాయతీ చైర్మన్ సరితా గుప్తా, మాజీ నగర పాలిక చైర్మన్ ఎం.ఇలియాస్, ఏఐసీసీ మాజీ సభ్యుడు కల్యాణ్ సింగ్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేత వీకే శుక్లా ఉన్నారు. కాగా, పార్టీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్, ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జి అవినాష్ పాండే, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ఆరాధనా మిశ్రాలు ఎన్నికల ప్రధాన వ్యూహకర్తలుగా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యాహకర్తల్లో ఒకరుగా ఉంటూ పార్టీకి ఇటీవల గణనీయమైన విజయాలు సాధించి పెట్టిన సునీల్ కనుగోలు సైతం రాయబరేళి ఎన్నికల్లో మరోసారి వ్యూహకర్తగా తన సత్తా చాటుకోనున్నారు. ప్రియాంక గాంధీ అభ్యర్థిత్వంపై ఆసక్తి పెరుగుతున్నట్టు ఆయన జరిపిన ప్రాథమిక సర్వేలో తేలినట్టు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర సమయంలోనూ కనుగోలు టీమ్ సర్వే జరిపింది. రాయబరేళి ఎన్నికల్లోనూ ఇప్పుడు ఆయన తన వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 80 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రాయబరేలి నియోజకవర్గం కాంగ్రెస్‌కు పెట్టని కోటగా నిలుస్తూ వచ్చింది. రాయబరేలిలో 5 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఈ నియోజవర్గానికి ప్రాతినిధ్య వహించిన సోనియాగాంధీ ఈ ఏడాది రాజ్యసభ సీటుకు మళ్లారు. సోనియాగాంధీకి ముందు రాయబరేలి నియోజకవర్గానికి ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించారు. 2004 నుంచి సోనియాగాంధీ ఇక్కడ ఓటమి ఎరుగని నేతగా నిలిచారు.

# వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి పంజకల్పనకే ముస్లింల సంపూర్ణ మద్దతు

-ముస్లింలకు విద్యా ఉద్యోగాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేసిన టిఆర్ఎస్

-కేబినేట్ లో ముస్లింలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వకుండా ముస్లిం సమాజాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

-ముస్లింల సంక్షేమం కేవలం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం

-మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అమీర్



**తరంగాలు న్యూస్ తొర్రూర్**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి అయిన పంజా కల్పనకే ముస్లింల సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొంటూ గత ప్రభుత్వమైన బీఆర్ఎస్ ముస్లింలకు విద్య ఉద్యోగ విషయాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అధికారం చేపట్టి ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించే విషయంలో పూర్తిగా మోసం చేసిందని ఆరోపిస్తూ గత మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలు బీఆర్ఎస్ పార్టీని ఓడించడంలో తమ వంతు పాత్రను పోషించారని గుర్తు చేస్తూ ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందనుకుంటే ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కేబినెట్ లో ఒక్క ముస్లిం మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటని విమర్శిస్తూ త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లింల సత్తా ఏమిటో బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు చూపుతామంటూ ముస్లింల సంక్షేమం కేవలం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని అంటూ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ ప్రాంతానికి చెందిన పంజకల్పన వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేయడం అభినందనీయమని అంటూ కల్పన వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు అయినప్పటికీ ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3ఉపాధ్యాయ ఎంట్రెన్స్ టెస్ట్ అయిన టెట్ మరియు పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ శిబిరాలు మరియు నిరుద్యోగులకు అనేక రకాలైన ఉద్యోగ తర్ఫీదులతోపాటు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించి విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపడం జరిగిందని అదేవిధంగా మహిళా సాధికారితే ధ్యేయంగా పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన మహిళలు తన కాళ్లపై తమ నిలబడే విధంగా మరియు ఆర్థికంగా బలపడే విధంగా కుట్టు మిషన్ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణతో పాటు ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తన వంతు కృషి చేయడం జరిగిందని తెలుపుతూ వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇలాంటి నిరుపేద కుటుంబానికి చెందిన పంజా కల్పనకే వరంగల్ పార్లమెంటుకు సంబంధించిన సబ్బండ మరియు బహుజన వర్గాల ప్రజలు మద్దతు తెలిపి ఆమెను పార్లమెంటుకు వెళ్లే విధంగా తమ తమ ఓట్ల ద్వారా అత్యధిక మెజార్టీని ఇచ్చి ఆశీర్వాదాలు ఇవ్వాలని పిలుపునిస్తూ వరంగల్ పార్లమెంట్ లో ఉన్న ముస్లిం సమాజం మొత్తం కల్పనకే మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ పాషా,మహమ్మద్ గఫార్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ అబ్బాస్ అలీ, షేక్ యాకుబ్ పాషా,సయ్యద్ ఖాజాపాషా మరియు సలీం పాషాతదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి...






**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలను నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాలల సమీక్ష సమావేశం లో డిఈఓ వాసంతి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, మెక్మా పిడి రేణుక మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక అయిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనలో పెండింగ్ లో ఉన్న పనులను మండలాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఎంపిక అయిన స్కూల్స్ 663 లో ఇప్పటి వరకు 117 పనులు గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా పనులకు గురువారం వరకు ప్రణాళికలు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. రోజువారీగా పనులు పర్యవేక్షణకు స్ప్రెడ్ షీట్ తయారు చేసి ఏ.ఇ., ఏపీఎం,ఎంపిడిఓ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ లతో పనుల పర్యవేక్షణకు గూగుల్ మీట్ ఏర్పాటు చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను కమిటీ తీర్మానం ద్వారా ఆమోదం పొందిన పనులను జూన్ 5 వరకు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి కావాలని అన్నారు. కమిటీల ఆధ్వర్యంలో 25వేల రూపాయల లోపు చిన్న చిన్న పనులను మరమ్మతులు టాయిలెట్లు విద్యుత్ సరఫరాల, బ్లాక్ బోర్డు, తదితర పనులు మే మొదటి వారంలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో సుధీర్ రెడ్డి సి. ఓ., డి.ఇ.,చెందర్ రావు ఇఇ టి ఎస్ రాజా శేఖర్, ఇ ఇ పంచాయితీ రాజ్ ఇజ్జగిరి,నరేందర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

-ఖమ్మం వన్ టౌన్ సిఐ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి 8 లక్షల విలువ చేసే 32 కిలోల గంజాయి, 5000/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు, మరో ఇద్దరు నిందుతులు పరారీలో వున్నట్లు పెర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. మిశాల్ అనే ఏ4 నిందుతుడు సూచనల మేరకు సికింద్రాబాద్ లో వుంటున్న ఏ3 నిందుతుడు సంజయ్ సింగ్ కు 32 కేజీల గంజాయి అప్పగించేందుకు

ఒడిస్సా రాష్ట్రం,గజపతి జిల్లా,బోమిక గ్రామానికి చెందిన ఏ1) భరత్ అలియానా,52 సం,,ఏ2) పద్మ తుల అలియానా, 45 సం, అనే ఇద్దరు నిందుతులు గంజాయిని విశాఖపట్నంలో తీసుకొని రైల్లో సికింద్రాబాద్ బయలుదేరారు. ఎవరికి అనుమానం రాకుండా సోమవారం ఖమ్మం రైల్వే స్టేషన్ దిగారు. మరో రైలులో సికింద్రాబాద్ వెళ్లెందుకు ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో వున్న రామాలయం దేవాలయం వద్ద వేచివున్నారు. అనుమానాస్పదంగా వున్న ఇద్దరినీ ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తసుకొని బ్యాగులు తనిఖీ చేయగా 32 కేజీల గంజాయి, ఐదు వేల రూపాయల నగదు వున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై సి ఆర్.నం.161/2024 యు/ఏస్ 8 (సి) ఆర్/ 20 (బి) ( ii ) (సి), 29 ఆఫ్ ఎన్ డి పి ఏస్ యాక్ట్-1985 ఆఫ్ కింద ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# కుక్కల దాడిలో దుప్పి మృతి





**పినపాక /తరంగాలు**

కుక్కల దాడిలో దుప్పి మరణించిన ఘటన పినపాక మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తోగ్గూడెం గ్రామానికి సమీపంలో ఉన్న పెద్దవాగు, పొట్లపల్లి గుట్ట నుండి ఊర కుక్కలు దుప్పిని తరుముకుంటూ వేటాడుతూ తోగూడెం గ్రామంలో బొడ్డు సరోజినీ ఇంటి వైపు వచ్చాయి. వెంటనే గమనించిన సరోజినీ కుక్కలను తరిమివేశారు. ఈ ఘటనలో దుప్పి మరణించిందని , సమాచారాన్ని అటవీశాఖ అధికారులకు తెలిపినట్లు సరోజినీ తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారి లక్ష్మణరావు దుప్పిని స్వాధీన పరుచుకున్నారు. పంచనామా అనంతరం అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**పినపాక /తరంగాలు**

ఉదయం 9 గంటల నుంచే భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతేనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచించారు.

# కడియం కావ్యని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే గారి నివాసంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు శ్రీ కడియం శ్రీహరి ని, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను నల్లగొండ-ఖమ్మం- వరంగల్ కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్యే అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు






**-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య..**
**-గుర్తుల కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించిన కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్...**


వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ఎన్నికల సంఘం నిబంధనల మేరకే గుర్తుల కేటాయించినట్లు 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య తెలిపారు.సోమవారం మధ్యాహ్నం నామినేషన్ ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి అభ్యర్థులకు సింబల్స్ (గుర్తుల) కేటాయింపు జరిపారు.అనంతరం ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సూచనలు చేస్తూ రాష్ట్రం లో గుర్తింపు పొందిన పార్టీలకు ప్రత్యేకం గా ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించిందని , ఎన్నికల సంఘం చే గుర్తింపు పొందని, రిజిస్టర్ అవ్వని, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు తెలుగు అక్షర మాల ప్రామాణికం గా అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందని, ఒకే గుర్తును ప్రతిపాదించిన ఇద్దరు అభ్యర్థులకు డ్రా పద్ధతిలో సింబల్ కేటాయింపు చేశామని, ఎన్నికల సంఘం సూచించిన గుర్తులలో నుండి ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఆర్ ఓ సంధ్యారాణి,సహాయ ఆర్ ఓ కే శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే,రాధిక గుప్తా, పీయూష్ కుమార్, డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, వివిధ పార్టీల నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ కు అదనపు కోర్టులు కేటాయించాలి

**- బి ఆర్కే- బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ..**



తరంగాలు న్యూస్ తొర్రూర్...

ఆదివారం తెలంగాణా హైకోర్టులో రాష్ట్రవ్యాప్త బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల కన్వెన్షన్ లో మహబూబాబాద్, తొర్రూర్ అసోసియేషన్ ల తరపున ప్రముఖ న్యాయవాది,బార్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం పాల్గొని, తొర్రూరులో అదనపు కోర్టుల కేటాయింపు,స్టాఫ్ కొరత వంటి సమస్యలను ఫెడరేషన్ ఎదుట ప్రస్తావించారు.. అందుకు కన్వెన్షన్ ఆర్గనైసర్స్ కూడా సానుకూలంగా స్పందించి సదరు సమస్యల పరిష్కారం దిశగా ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తామని, తీర్మానాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ మరియు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో రాష్ట్రం లోని 108 బార్ అసోసియేషన్ ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని తమ,తమ ప్రాంత సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం దిశగా భవిష్యత్తులో ఐక్య కార్యాచరణను రూపొందించాలని

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే వృధా

**-కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి గెలుపు ఖాయం**
**-ఇంటింటి ప్రచారం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



తరంగాలు-వనపర్తి

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అని హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజలను కోరారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుభోదయం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మల్లు రవిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రచారంలో భాగంగా వార్డులో ఉన్న సమస్యలను ప్రజల వ్యక్తిగత సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ లతో పాటు తను కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో 16 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరారని వారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వారి వార్డులలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వాటిని ప్రస్తుతం పరిష్కరించే దిశగా వెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్, పెన్షన్లు, రేషన్ కార్డు ల సమస్యలను గుర్తిస్తున్నామని త్వరలోనే వాటినన్నిటిని అర్హులకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటాం.

**-రఘువీర్ రెడ్డి లక్షా మెజార్టీ దిశగా పనిచేస్తాం**
**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోమవారం సంచలన కామెంట్స్ చేశారు. ఆయన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అదే విధంగా ఆయన చేరిక చెల్లదని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన విడుదల చేసిన విషయం కూడా తెలిసిందే. భార్గవ్ చేరికను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో పాటు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ కూడా వ్యతిరేకించారు. కాగా ఆయన సోమవారం స్థానిక వాసవిభవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంచలన కామెంట్స్ చేశారు ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాల వారే, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో జానారెడ్డి కుటుంబంతో సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నందున తామంతా ఆయన గెలుపుకు కృషి చేయాలని, మిర్యాలగూడ పట్టణంలో భారీ మెజారిటీ తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయంపై మాట్లాడుతూ పార్టీలో చేరికను నిలిపివేయడం అధిష్టానం నిర్ణయమని, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా.. తాము కట్టుబడి ఉంటామని సంచలన ప్రకటన చేశారు. అదేవిధంగా స్థానిక నాయకులతో కూడా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో రఘువీర్ రెడ్డికి మిర్యాలగూడ పట్టణంలో అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా ఆయన తెలిపారు.ఆయనతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్స్ మెరుగు రోశయ్య,తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉబ్బపల్లి సోములు, పిఎస్ఎస్ చైర్మన్ బంటు శ్రీనివాస్, కౌన్సిలర్స్ సాధేఖా భేగం ఖాదర్,సురకారపు ఉదయ్ భాస్కర్, కర్నె ఇందిరా గోవిందరెడ్డి, సైదిరెడ్డి, అమృతం దుర్గ సత్యం, చీదెల సత్యవతి శ్రీనివాస్, మల్గంరమేష్, పత్తిపాటి సంధ్య ఉబ్బపల్లి సోములు,సలీం, బెల్లం దేవకమ్మ, లింగారెడ్డి,సోముడు,అయోధ్య,కోల వెంకన్న, దుర్గారావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి రఘురాం రెడ్డి ప్రచారం

**-ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఓట్ల అభ్యర్థన**
**-కదిలొచ్చిన వామపక్ష నాయకులు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సీపీఐ, సీపీఎం బలపర్చిన ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రచారం చేశారు. హమాలీలు, వ్యాపారులు, రైతులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు వెన్నంటి ఉండి..యార్డు మొత్తం తిప్పారు.ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి, పాలన సాగిస్తానని తెలిపారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారీ మెజారిటీ అందించి..విజయ ఢంకా మోగిద్దామని అన్నారు. కామ్రేడ్లమంతా మీ వెంటే అని సీపీఎం సీనియర్ నాయకులు యర్రా శ్రీకాంత్ కోరారు.రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం ఉదయం వాకర్లతో మాట్లాడారు. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనుకొండ రాధా కిషోర్, నాయకులు జొన్నలగడ్డ రవి, దీపక్ చౌదరి, ఎండీ.ముస్తఫా, జ్యోతిర్మయి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పక్కడ్బందీ చర్యలు చేపట్టాలి

-ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేకాధికారి డాక్టర్ బి.గోపి.
-తాగునీటి సరఫరా పై కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి జీడబ్ల్యూఎంసి, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష....
-క్షేత్ర స్థాయి లో కె యు సి ఫిల్టర్ బెడ్ నీటి సరఫరా నిర్వహణ తీరు ను పరిశీలించిన గోపి..





**వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు**

గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేకాధికారి డాక్టర్ బి. గోపి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో నగరంలో తాగునీటి సరఫరా పై హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి జీడబ్ల్యూ ఎంసీ, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా త్రినగరిలో ప్రతి రోజు ఎంత ఎం ఎల్ డి నీటి సరఫరా చేస్తున్నారు, తాగునీటి సమస్యలు ఏ యే ప్రాంతాల్లో ప్రధానం గా ఉన్నాయి, నగరంలో ఎన్ని వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారనే వివరాలను డాక్టర్ గోపి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు (భూగర్భ జలాలు)తరిగిపోతున్నాయని, ఇలాంటి సమయంలో నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 66 డివిజన్లకు అవసరమైన త్రాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చూడాన్నారు. ప్రస్తుతం రోజు 210 ఎం ఎల్ డి నీటి సరఫరా చేస్తున్నారని, దీనికి అదనం గా మరో 40 ఎం ఎల్ డి త్రాగు నీటిని సరఫరా చేయాలన్నారు. వేసవి పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు.తాగునీటి సరఫరా క్రమం లో ఎట్టి పరిస్థితిల్లో లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఇక వేళా ఏదైనా సమస్య ఉత్పన్నం ఐతే గంటల వ్యవధిలోనే మరమ్మతులు చేసి నీటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిధి లోని సమస్యాత్మక ప్రాంతాల పైన ప్రత్యేక దృష్టి సారించి అదనంగా నీరు అందించాలన్నారు. తాగునీటి సరఫరా రోజువారి నివేదిక కమిషనర్ కు సమర్పించాలన్నారు. నీటి సరఫరా లో సమస్యల పరిష్కారానికి స్వయం సహాయక బృందం సభ్యులు(ఎస్ హెచ్ జీ)/ రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల సహకారాన్ని తీసుకోవాలన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యాత ఇస్తున్నదని. తాగు నీటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ ప్రతి రోజు పరిష్కరానికి చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ తరవాత వరంగల్ నగరంమే పెద్దదని ఆ స్థాయిలో తాగునీటి సరఫరా జరగాలన్నారు. తాగునీటికి సంబంధించిన ఏ చిన్న సమస్య తలెత్తినా ఆ సమస్యను వెంటనే పరిష్కరించేవిధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులను వార్డుల ప్రత్యేక అధికారులుగా నియమించామని, ప్రతిరోజు డివిజన్లకు క్షేత్ర స్థాయిలో పర్యటించి చివరి ఇంటి వరకు తాగునీరు చేరే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ రెండు నెలల్లో ప్రణాళిక ప్రకారం నీటి సరఫరా జరగాలన్నారు.గ్రేటర్ కమిషనర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా వరంగల్ మహానగరంలోని 66 డివిజన్లకు తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజీలు,మరమ్మతు పనుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ లో ఉన్న 24 వాటర్ ట్యాంకర్లకు తోడుగా వేసవి లో మరో 25 అదనపు వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయంగా నగరంలో తాగునీటి సరఫరాను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం గా తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ లో నీటి సంబంధ సమస్యల సత్వర పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు పరిష్కరిస్తున్నామని, దీనికితోడుగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసి స్వయంగా అధికారులు సమస్యాత్మక ప్రాంతాల ప్రజలకు ఫోన్ చేసి నీటి సరఫరా స్థితి గతులపై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకొంటున్నామని అన్నారు. నగరం లో గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలలో ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్ లో ఏఈ క్షేత్ర స్థాయి అధికారితో ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు లీకేజీల అరికట్టడం, మరమ్మతులు చేయడం జరుగుతున్నదని కమీషనర్ తెలిపారు.అనంతరం ప్రత్యేక అధికారి నగర పరిధి లోని కే యు సి ఫిల్టర్ బెడ్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నీటి సరఫరా నిర్వహణ తీరు ను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇట్టి సమీక్ష లో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, ఈ ఈ లు రాజయ్య, బి ఎల్ శ్రీనివాస్, శ్రీనివాస్రావు, ప్రత్యేక అధికారులు, డీఈ లు, ఏ ఈ లు, లైన్ మెన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన అంగడి రవికాంత్



హంటర్ రోడ్ లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కాజీపేట్ బాలుర విద్యార్థి అంగడి రవికాంత్ అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ అతియా సూల్తానా తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 కి 989 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలిచిన విద్యార్థికి కళాశాల ఆద్యాపక బృందం ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమానికి DMWO మేన శ్రీను , RLC శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ అతియా సుల్తానా తో పాటు జూనియర్ లెక్చరర్స్ శిరిష, అన్నపూర్ణ, నందకిశోర్, అశోక్, తిరుపతి, ప్రశాంత్, రాజేంద్రచారి , అయేషా, DEO సూల్తాన్ మరిము అరబిక్ ట్యూటర్ మహామ్మద్ రియాజుద్దీన్, అమీర్ పాల్గోన్నారు .

## నాటు సారా పట్టివేత ఒకరు అరెస్ట్



**తరంగాలు-వనపర్తి**

వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యూ బాలాజీ నగర్ లో ఉన్న ఓ ఇంట్లో ఐదున్నర లీటర్ల నాటు సారాను సోమవారం స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు వనపర్తి ఎక్సైజ్ ఎస్ ఐ సంధ్య తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం న్యూ బాలాజీ నగర్ కాలనీకి చెందిన బాలమ్మ ఓ ఇంట్లో సారాను విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. దాడుల్లో సారాను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కి తరలించినట్టు ఎస్సై సంధ్య తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు

### -కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

మొయినాబాద్లో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జి. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లు పోతాయి.. కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు వస్తాయని తెలిపారు. ఇదే విషయాన్ని మొన్నటి సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడగానే.. బీజేపీ నేతలకు గుబులు పట్టుకుందని అన్నారు. అందుకే ఇప్పుడు మాట మార్చి ఏదేదో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన ఇంటికి వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆదరించానన్నారు. ప్రతీ ఒక్కరి కష్టం తెలుసుకుని, తీర్చటానికి ప్రయత్నించానని తెలిపారు. ఐదేళ్ల నుంచి జనాన్ని పట్టించుకోని బీజేపీ అభ్యర్థి.. ఇప్పుడొచ్చి అందరికీ అపాయింట్మెంట్ ఇస్తా, అందరినీ కలుస్తా అంటే ఎవరు నమ్ముతారని ఆరోపించారు. చేవెళ్ల లోక్?సభ పరిధిలో అందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయించే బాధ్యత తనదని రంజిత్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రూ.500కే గ్యాస్ సిలిండరు వస్తుంది.. అర్హులైన వారందరకీ 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు స్కీమ్ వర్తిస్తుందని చెప్పారు.లోక్?సభ ఎన్నికలు అయిపోయాక తాము ఎక్కడికీ పోమని.. ఈ గడ్డ మీదనే ఉంటామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మళ్లీ మీ దగ్గరకే వస్తామని రంజిత్ రెడ్డి తెలిపారు. మీలో ఎవరికైనా ఆరు గ్యారంటీలు అమలుకాకపోతే అప్పుడు అడగండి అని అన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి తీరతామని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో రాజకీయం

-ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా చోద్యం
-కావాలనే జగన్ నాటకాలు: చంద్రబాబు



**తరంగాలు-కర్నూలు,**

పెన్షన్ పంపిణీలో ఏపీ ప్రభుత్వం నిర్ణయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నప్పటికీ వైసీసీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వీరితో పెన్షన్ పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా గూడూరులో చంద్రబాబు క్యాంప్ సైట్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీ సీఎం వైఎస్ జగన్ తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనానికి బదులుగా ఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉన్నా, స్వార్థ ప్రయోజనాల కోసం అలా కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. పెన్షన్ల పంపిణీని ఏపీ ప్రభుత్వం రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాల్సి ఉన్నా, డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని మార్చి 29న ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బులు లేక పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయలేదు, అదే సమయంలో వైసీపీ నేతలు వృద్ధులను ఎండలో పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. ఈ కుట్రల కారణంగా 33 మందిని చనిపోయారు. ఆ మరణాలు ప్రభుత్వ హత్యలే. వారు ఆత్మహత్య చేసుకోలేదు' అని వివరించారు. ఏప్రిల్ నెలకు సంబంధించి వైసీపీ చేసిన కుట్ర, కుతంత్రం వల్ల 33 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల కిందటి కుట్రలను జగన్ మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ (ఇఅ) కింద పని చేయాలి. సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఈసీ మాట పెడచెవిన పెట్టి.. పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారు. బ్యాంక్ అకౌంట్ లేని వాళ్లకు మాత్రమే ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. 65,49,000 మంది లబ్దిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరికాయని చెబుతున్నారు. ఏప్రిల్ నెల సమయంలో లేని బ్యాంక్ అకౌంట్లు...ఇప్పుడు ఎలా వచ్చాయని చంద్రబాబు ప్రశ్నించారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవని ప్రభుత్వానికి ఇప్పుడెలా తెలిసిందని,భోగస్ రిపోర్టులతో కాలయాపన కాకుండా ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని చంద్రబాబు సూచించారు. బ్యాంకు అకౌంట్లో పింఛన్ డబ్బులు వేస్తే.. వాళ్లు ఎండలో బ్యాంకులు, ఏటీఎంలకు క్యూ కట్టి ప్రాణాలు పోతే ఏపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని చంద్రబాబు హెచ్చరించారు. ఓటర్ స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారని.. వీరితో పెన్షన్లు పంపిణీ చేస్తే పక్రియ ఈజీగా పూర్తవుతుందన్నారు. ఎన్నికల నాటికి స్లిప్పులు కూడా ఇవ్వవచ్చని సూచించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# విద్యార్థుల భవిష్యత్తును అదికారంలో నెట్టేసిన సాయిరాం డిగ్రీ కళాశాల

- ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలను ఇప్పటికీ విడుదల కానీ వైనం..
- ఫలితాలు తక్షణమే విడుదల చేయాలి...
- సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు...

**తరంగాలు న్యూస్ తొర్రూరు**

తొర్రూరు లోని సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలని సాయిరాం డిగ్రీ కళాశాల ముందు సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మద్దతుగా ఫలితాలు విడుదల చేయాలని నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మరియు విద్యార్థులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గత మూడు నెలల క్రితం జరిగిన ఒకటి ,మూడు, ఐదవ సెమిస్టర్ డిగ్రీ పరీక్షల్లో భాగంగా మహబుబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి సాయిరాం డిగ్రీ కళాశాల బి ఏ, బి జెడ్ సి, బీఎస్సీ మూడవ సంవత్సరం విద్యార్థులు దాదాపు 200 మంది పరీక్షకు హాజరైతే కాకతీయ యూనివర్సిటీ ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదలై నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫలితాలు రాక సాయిరాం డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో, కాకతీయ యూనివర్సిటీ ఫీజుల దోపిడీతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడేశారని అన్నారు. ఆరవ సెమిస్టర్ పరీక్షలు వచ్చేనెల 6 నుండి ప్రారంభం కానున్న తరుణంలో ఇప్పటివరకు ఫలితాలు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, పై చదువులకు ఇబ్బందులు పడుతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామన్నారు. సాయిరాం డిగ్రీ కళాశాల యాజమాన్యం ఇంటర్నల్ మార్కులు కలపకుండా యూనివర్సిటీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థుల ఫలితాలు ఆగాయని అన్నారు. విద్యార్థులు యాజమాన్యానికి సంప్రదించిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఫోన్లు కూడా ఎత్తడం లేదని కలవడం కూడా లేదని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ సంప్రదించాలనుకుంటే వారి యొక్క వివరాలు వెబ్సైట్లో సరైన విధంగా లేవని అన్నారు. ఇప్పటికైనా కాకతీయ యూనివర్సిటీ అధికారులు కళ్ళు తెరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పవన్, మనోజ్ ,రమేష్, శివ, ఉదయ్, వెన్నెల, హారిక, జాస్మిన్ తదితర విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు.






## ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

– రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



**తరంగాలు /హైదరాబాద్**

ఉదయం 9 గంటల నుంచే భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతెనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు

## హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ పాఠశాల ప్రారంభోత్సవ

-కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి




**తరంగాలు-కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం చంద్రగిరి నగర్ చౌరస్తాలో నవాబ్ స్థాపించినటువంటి హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో ఆయన సభాముఖంగా మాట్లాడుతూ నవాబ్ తనకు మంచి మిత్రుడు అని శ్రేయోభిలాషి అని తెలియజేస్తూ ఆయన నూతనంగా ప్రారంభించినటువంటి హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఎంతో విజయవంతంగా కొనసాగాలని తెలియజేస్తూ అలాగే రాబోయే రోజుల్లో మరెన్నో బ్రాంచ్ లు ఓపెన్ చేయాలని మనసారా కోరుకుంటున్నట్టు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ నగర్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అన్వర్ పవన్ తదితరులు పాల్గొనడం జరిగినది

## దేశం అభివృద్ధి కావాలంటే, అధికారంలో ఇండియా కూటమి ఉండాలి

-వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఎం నేతలతో సమావేశమైన మంత్రి జూపల్లి.

**తరంగాలు-వనపర్తి**



సిపిఎం నాగర్ కర్నూల్ పార్లమెంట్ కార్యకర్తల సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సందర్భంగా సిపిఎం పార్టీ ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లు రవి , ఎమ్మెల్యే మెగా రెడ్డి , హాజరై వారు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సిపిఎం ఈ పార్లమెంట్ పరిధిలో మద్దతు ఇవ్వడం మంచి పరిణామం అని కలిసికట్టుగా బిజెపి మత ఉన్మాద చర్యలపై, ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కార్పొరేటర్లకు దోచిపెడుతున్న వారిని ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, వీరికి పరోక్షంగా మద్దతిస్తున్న వారిని కూడా ఓడించాలని వారు అన్నారు. రానున్న రోజుల్లో ఇండియా కూటమి గెలుపులో ఐక్యంగా పనిచేసే మల్లు రవి ని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

# భాజపా అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎం ఎస్ పి జాతీయ నాయకుడు....

**తరంగాలు /సంగెం**

దామెర మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, మంద రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి పరకాల నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొని వరంగల్ పార్లమెంట్ స్థాయి ఎమ్మార్పీఎస్ కరపత్రణ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జరగనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భాజాప అభ్యర్థి ఆరూరి రమేష్ ని రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంట్ ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉంటే కాంగ్రెస్ భాజపా పార్టీలు మాదిగలకు సముచిత స్థానం కల్పించకపోవడం రాజకీయంగా మాదిగలను సమాధి చేశారని ఆయన మండిపడ్డారు. ఈరోజు రాజకీయ పార్టీలు కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని భారత రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవడం కోసం రాజకీయ నాటకాలు ఆడుతున్నారు. కానీ ఈ దేశంలో వచ్చేది భాజాప సర్కారే రిజర్వేషన్లు మార్చడం అనేది కేవలం దుష్ప్రచారమే అని ఆయన గుర్తు చేశారు. రిజర్వేషన్లు భారత రాజ్యాంగం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో మరోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తేనే దేశాన్ని శత్రుదేశాలను కూడా కాపాడ గలుగుతాడు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల పేద ప్రజలందరూ భాజాపను హక్కున చేర్చుకొని ఈ భారతదేశానికి మరో మారు నరేంద్ర మోడీ ని దేశ ప్రధాని చేయాలని వారు గుర్తు చేశారు మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఆరూరి రమేష్ ని గెలిపించాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ దామెర మండలం ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ దామెర మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ దామెర మండల కార్యదర్శి గోవిందు కర్ణాకర్ మాదిగ ఎంఎస్ ఎఫ్ మండల నాయకులు చింతం ఈశ్వర్ మాదిగ ఏం ఎస్ ఎఫ్ పసరగొండ గ్రామ అధ్యక్షులు బోర్ర జయపాల్ మాదిగ ఏం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గజ్జి ప్రేమ్ సాగర్ మాదిగ ఏం ఎస్ ఎఫ్ పసరగొండ గ్రామ నాయకులు దామెర గ్రామ కుల పెద్దలు పోషాలు మరియు ఐలయ్య, రాధక్క తదితరులు పాల్గొన్నారు. జిల్లెల్ల మురళి మాదిగ ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి దామెర మండల ఇంచార్జదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధిని విస్మరించాడు కాబట్టే రెడ్యానాయక్ కు దారులు మూసుకుపోయాయి

-డోర్నకల్ మాజీ సర్పంచ్ మాదా లావణ్య శ్రీనివాస్ ఆరోపణ.
-డోర్నకల్ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే

**తరంగాలు /డోర్నకల్**

రెడ్యా నాయక్ డోర్నకల్ మండలాన్ని అన్ని రంగాల్లో నిర్లక్ష్యం చేశారు కాబట్టే అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోవడం వలననే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని డోర్నకల్ రావాలంటేనే ఆయనకు రహదారులు మూతపడ్డాయని డోర్నకల్ మాజీ సర్పంచ్ మాదా లావణ్య శ్రీనివాస్ ఆరోపించారు మంత్రిగా ఉన్నప్పుడే మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ డోర్నకల్ లో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించలేకపోయాడని తెలిపారు మహబూబాబాద్ ఎంపీగా మాలోతు కవిత డోర్నకల్ రైల్వే జంక్షన్ కు ఏమి చేసిందో చెప్పాలని జంక్షన్ లో ఎన్ని సూపర్ ఫాస్ట్ రైళ్లను ఆపిందో పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతికి వెళ్లేందుకు కనీసం పద్మావతి ఎక్స్ప్రెస్ రైలు కూడా హాల్టింగ్ సౌకర్యం కల్పించలేకపోయిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజకంగా పరిపాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు రైతు రుణమాఫీ పై టిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న రాద్ధాంతం సరైనది కాదని తెలిపారు ఆగస్టు 15 నా రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబితే దాన్ని టిఆర్ఎస్ పార్టీ నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో రాద్ధాంతం చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో తన బిడ్డ మాలోతు కవితకు ఓట్లు వేయాలని డోర్నకల్ మండలంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మొహం పెట్టుకొని పర్యటిస్తున్నాడని విమర్శించారు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రన్ నాయక్ ను విమర్శించే అర్హత టిఆర్ఎస్ పార్టీ నేతలకు లేనేలేదని తెలిపారు డోర్నకల్ మండలాన్ని ఐదు సంవత్సరాల లోపే ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలిపారు మహబూబాబాద్ పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్ అధిక మెజార్టీత బలరాం నాయక్ గెలవడం ఖాయం అని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ నేతలు డోర్నకల్ మండలంలో కంటికి కూడా కనపడరని తెలిపారు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ను విమర్శించే అర్హత టిఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని తెలిపారు డోర్నకల్ మండలాన్ని అభివృద్ధి ఎలా చేయాలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలుసునని వివరించారు అభివృద్ధి ఎవరు చేస్తే ప్రజలు వారి పక్షాన ఉంటారని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదని తెలిపారు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని తెలిపారు పరోక్షంగా వారి ఓటమిని వారే అంగీకరిస్తున్నట్లు వివరించారు.



# ఖమ్మం రోడ్డు షో అనంతరం మాజీ సీఎం కేసీఆర్ కామెంట్స్



**తరంగాల/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.ఖమ్మం లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఎండ ఉన్నా కూడ సభకు వచ్చినందుకు ధన్యవాదాలు. నామ నాగేశ్వరరావు నాకు ఒక మాట చెప్పారు. ఆయన జిల్లా, మన రాష్ట్రం బాగుపడాలని కోరిక.పంజాబ్ కంటే ఎక్కువగా మనం ధాన్యం పండించాం. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయమని చెప్పింది, తెలంగాణ క్యాబినెట్ మొత్తం వెళ్లి ఢిల్లీ లో ధర్నా చేశాం. నాడు ఒక్క బీజేపీ ఎంపీ కానీ, కాంగ్రెస్ ఎంపీ కానీ ఒక్కరు నోరు తెరవలేదు.బీజేపీ నుండి తెలంగాణ రాష్ట్రంలో ఒక కేంద్రమంత్రి ఉన్నదుజ్ ముగ్గురు ఎంపీ లు ఉన్నారు తెలంగాణ రాష్ట్రం గురించి మాత్రం మాట్లాడరు. సీఎం రేవంత్ రెడ్డి వంటి దద్దమ్మలు మనకు ఎందుకు. ఖమ్మం జిల్లా ఇబ్బందులు శాశ్వతంగా పూర్తి కావాలని దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మాణం చేశాం.నేను సీఎం గా ఉన్న సమయంలో నరేంద్ర మోడీ ఇటువంటి ప్రతి పాదన తెచ్చాడు, మా రాష్ట్రం కు చెందిన నీటిని ముట్టుకునే సమస్య లేదని తెగేసి చెప్పా. కేంద్రంలో బీజేపీ 400 సీట్లు, 370 సీట్లు గోవిందా, 200 సీట్లు కూడా దాటని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రంలో మనం 12 సీట్లు గెలవబోతున్నాం. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుంది మనం ఎంపీ గా నామాను గెలిపిస్తే నామా నాగేశ్వరరావు కేంద్ర మంత్రి అవుతారు.బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగే వరకు పోరాటం చేస్తుంది. నేను ఆమరణ దీక్షకు పూనుకుంటే నన్ను ఖమ్మం తీసుకుని వచ్చారు. అప్పుడు న్యూడెమోక్రసి, విద్యార్థి సంఘాలు నాకు బ్రహ్మరథం పట్టారు. రైతులకు 24 గంటలు కరెంట్ కల్పించాం, రైతు పండించిన పంటను కొనుగోలు చేశాం. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.ఎన్టీఆర్ వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో సంక్షేమ పాలన వచ్చింది.అనేక మంచి కార్యక్రమాలు నిజమైన సంక్షేమం కాంగ్రెస్ చేయలేదు, ఎన్టీఆర్ సమయంలో జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ నీ మించి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం.రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి పథకం పెట్టుకున్నాం, సిఎం కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇస్తా అన్నారు.ఇప్పుడు అడిగితే చెప్పుతో కొడతా అంటున్నారు, ఆయనకు నేను చెప్పేది ఒకటే ప్రజలతో పెట్టుకుంటే నాశనం అవుతారు.బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కరెంట్ పోలేదు,కాంగ్రెస్ వచ్చాక నిత్యం కరెంట్ కోతలే. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాదు, వట్టి విక్రమార్క..కాంగ్రెస్ ప్రభుత్వం ఒస్మానియా యూనివర్సిటీ కి నీళ్లు ఇచ్చే దిక్కు లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం లో వరి కోతలు, కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు.రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తానని ఇంతవరకు చేయలేదు.మాజీ మంత్రి హరీష్ రాజీనామా చేసిండు, నువ్వు అలా చేయగలవా రేవంత్ రెడ్డి. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని నేను ప్రశ్నిస్తే నిన్ను జైల్ లో వేస్తా, కళ్ళు గుడ్డు పీకుతా అని బెదిరిస్తున్నారు.జైల్ లో వేస్తా అంటే భయపడే వ్యక్తి కాదు కేసిఆర్. కాంగ్రెస్ నాయకులు వాళ్ళు వాళ్ళే కొట్టుకుంటున్నారు, బీజేపీ వాళ్లు పార్లమెంట్ ఎన్నికల తెల్లారే ప్రభుత్వం ఫాం చేస్తామని స్టేట్ మెంట్ కు ఇస్తున్నారు.నాగార్జున సాగర్ లో 432 అడుగుల నీరు ఉన్న పంటలకు నీరు అందించలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది.నేలకొండపల్లి మండలంలో పంటలు ఎండిపోయాయి అని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బాధపడుతున్నారు. రైతులకు రైతు బంధు రాలేదు సంక్షేమ పథకాల అమలు కోసం పోరాడదాం.రైతు బంధు మేము బుర్ర లేకుండా పెట్టలేదు, ప్రపంచ వ్యాప్తంగా సబ్సిడీ లేకుండా ఎటువంటి కార్యక్రమం జరగలేదు అందుకే రైతు బంధు పథకం పెట్టాం.కాంగ్రెస్ ప్రభుత్వం అంటుంది 5 ఎకరాలు ఉన్నవారికే రైతు బంధు ఇస్తాం అంటున్నారు, 6 ఎకరాలు ఉన్నవారు కోటీశ్వరుల.ఖమ్మం నగరంలో మూడు రోజులకు ఒకసారి మంచి నిరు వస్తుంది, మన పాలనలో నిత్యం నిల్లు ఇచ్చాం. ఇద్దరు మంత్రులు ఉన్న రైతుల పంటలకు నీళ్ళు ఎందుకు ఇవ్వలేదు, రైతులు పాలేరు జలాశయానికి వచ్చి బద్దలు కొడతా అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు ఒక్కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాం.పెద్ద స్థాయిలోకి వెళ్ళే అవకాశం నామా నాగేశ్వరరావుకు ఉంది ఆయన కు ఓట్ వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కని విని ఎరుగని రీతిలో రోడ్ షో జరిగింది.ఇంతలా ఏ సభలకు కూడా ఇంతలా జనాలు రాలేదు. ఎన్టీఆర్ ఆశీస్సులతో నన్ను ఎంపీ గా ఎన్నుకున్నారు. అలానే కేసిఆర్ నన్ను ఆదరించి ఎంపీ అభ్యర్థిగా పోటీ చెపించారు.నేను గెలిచిన తర్వాత నీళ్ళ, నిధులు నియామకాల కోసం పార్లమెంట్ లో కొట్లాడను. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసింది.మెడికల్ కళాశాలల మంజూరు, నవోదయ స్కూల్ ల కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయలేదు. మన నాయకుడు కేసిఆర్ రైతుల పక్షపాతి ఆయన రైతులకు 24 గంటల కరెంటు, నీళ్లు అందించి రైతులకు అండగా నిలిచారు. తెలంగాణ గొంతుక పార్లమెంట్ లో వినిపించాలి అంటే మీ బిడ్డను ఆశీర్వదించి మరొకసారి గెలిపించి పార్లమెంట్ కు పంపించాలి. బీఆర్ఎస్ ఎంపి లు మాత్రమే తెలంగాణ రాష్ట్రం గురించి పార్లమెంట్ లో మాట్లాడతారు గత ఎన్నికల్లో బీజేపీ 4, కాంగ్రెస్ 3 గెలుపొందారు కానీ ఏ రోజు పార్లమెంట్ లో తెలంగాణ గురించి మాట్లాడలేదు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నేను నోరు తెరిచి తెలంగాణ రైతు సమస్యల గురించి మాట్లాడాలని కానీ వారు మాత్రం దాన్ని అంగీకరించలేదు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

## మోడీ ఏలుబడిలో దేశం శక్తిమంతం

### -కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం
### -భద్రాచలం ప్రారంలో జెపి నడ్డా



**తరంగాలు-భద్రాద్రి కొత్తగూడెం,**

మోదీ పాలనలోనే భారత్ శక్తి వంతంగా ఉంటుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం తప్పదన్నారు. గిరిజనుల అభివృద్ధి వికాసం మోదీ పాలన లోనే జరుగుతుందన్నారు. కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామునికి సాష్టాంగ నమస్కారం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెచ్చుమీరిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన అసమర్థ పాలన అని జేపీ నడ్డా విమర్శించారు. ఇండియా కూటమిపై జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ.. లాలు ప్రసాద్ యాదవ్.. డీఎంకే పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభ కోణాల పార్టీ అని.. కుటుంబ పార్టీ అని విమర్శించారు. జన ప్రభంజనం చూస్తే ఖమ్మం గెలిచి తీరుతామన్నారు. అత్యంత కీలకమైన ఎన్నికల సమయం లో దేశ సమగ్రత కోరే ఒకే ఒక్క పార్టీ బీజేపీఅని అన్నారు. మోదీ సెక్యులర్ నేత అని.. ఆయన నాయకత్వంలో పని చేసే అవకాశం వినోద్ రావు, సీతారాం నాయక్‌లకు కల్పించాలని జేపీ నడ్డా అన్నారు

## బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శికి నియామక పత్రం




**తరంగాల-భోనగిరి**

బీజేవైఎం వలిగొండ మండల్ ప్రధాన కార్యదర్శిగా కొంతం శివరంజన్ రెడ్డి నియామ మయ్యారు. మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామానికి చెందిన ఆయన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వారికి బీజేవైఎం మండల అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు బిజెపి మండల అధ్యక్షులు సుదర్శన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

### -న్యూస్ 24 చానెల్ సర్వేతో తేలింది
### -బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ట్వీట



**తరంగాలు-హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే పలు సర్వేలు ప్రకటిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ.. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడించినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం బీఆర్ఎస్‌కు 8 సీట్లు వస్తాయని తేలింది. అయితే ఈ 8 సీట్ల నుంచి 13, 14 గెలిచేందుకు కష్టపడుదాం అని పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం.. బీఆర్ఎస్‌కు 8, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని న్యూస్ 24 చానెల్ చెప్పింది. అదే జరిగింది.

## ప్రజల భూములను కొట్టేసే కుట్రలు: లోకేశ్



**తరంగాలు-అమరావతి**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ప్రజల భూములు కొట్టేసే నల్ల చట్టమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దుయ్యబట్టారు. ఈ చట్టంతో ఆస్తి ప్రజలదా? జగన్, భారతి రెడ్డిలకు చెందుతుందా?అని నిలదీశారు. జగన్ బొమ్మతో సర్వే రాళ్లు, ఆస్తి పట్టాపై జగన్ ఫొటో ఉండటం వెనక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. తాజా చట్టంతో ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లు జగన్ దగ్గర ఉంటాయని ధ్వజమెత్తారు. ’ మీ బిడ్డను’ అని జగన్ ఊరూరా తిరిగినప్పుడే అనుమానం వచ్చిందన్నారు. ఇకపై జనం భూమి జగన్‌ది, జనం ఆస్తి జగన్ సొంతమని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చేసరికి అర్థమైందని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## వనపర్తి జిల్లాలో విజయవంతమైన ఓటరు శోభాయాత్ర

**తరంగాలు -వనపర్తి**

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు చేపడుతున్న స్వీప్ యాక్టివిటీ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సబ్బండ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, కళాకారులతో వనపర్తి జిల్లాలో సాయంత్రం వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ అత్యంత విజయవంతంగా పూర్తి అయ్యింది. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం, ఇందిరా పార్కు ఇలా మూడు దిక్కుల నుండి వేలాదిగా తరలి వచ్చిన సబ్బండ వర్గాల ప్రజలు ప్లకార్డులు, మేము ఖచ్చితంగా ఓటు వేస్తాం అనే నినాదాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందుకు గుమికూడారు. ఈ సందర్భంగా కలెక్టర్




ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటరు స్లీప్ ఇంటింటికీ వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. తన ఓటు ఎక్కడ ఉంది, ఏ ఏరియాలో ఉంది అనే వివరాలు స్లీప్ లో ఉంటుందని అది తెలుసుకొని నవ ఓటర్లు, మహిళలు, దివ్యంగులూ, వయసు పైబడిన వారితో సహా ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సి.విజిల్ యాప్ లేదా 1950 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ మే 13న జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటును నిర్భయంగా తనకు నచ్చిన అభ్యర్థికి వేయాలని కానీ ఖచ్చితంగా ఓటు వేయాలని కోరారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరించినా, భయభ్రాంతులకు గురి చేసినా పోలీస్ యంత్రాంగంలో ఎవరికైనా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని అందుకు పోలీస్ యంత్రాంగం రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ర్యాలీ లో వచ్చిన వారందరితో జిల్లా కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, కవులు, కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**తరంగాలు-హైదరాబాద్,**

వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ నియోజకవర్గంలోని పూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోదీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ముందు నిలబడలేకనే.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా



చేశారు. ఈసారి ఎన్నికల్లో హిందువులంతా ఏకమై భారతీయ జనతాపార్టీకి, నరేంద్ర మోదీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే రాహుల్ గాంధీ ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం ఓట్లను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.మరోవైపు.. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమని సంగీతా రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

MOVIES TIME

మంగళవారం 30 ఏప్రిల్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# తండేల్ ఓటిటి రైట్స్ 40కోట్లు

ఒకవైపు సినిమాలతో అలరిస్తూనే ఇటీవల 'దూత' వెబ్‌సిరీస్‌తో మెప్పించారు యువ కథానాయకుడు నాగచైతన్య. ఆయన ప్రధాన పాత్రలో చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'తండేల్' సాయిపల్లవి కథానాయిక. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో ఇది తెరకెక్కుతోంది. చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'తండేల్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సినిమా ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని, స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు దర్శకుడు చందూ మొండేటి. సినిమా సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తు న్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, స్టిల్స్‌ను చిత్ర బృందం పంచుకుంటోంది. ఇంతకు ముందె ప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనున్నారు. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఇది సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచే యాక్షన్ సీక్వెన్స్ అని చిత్రవర్గాలు తెలిపాయి. ప్రముఖ స్టంట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ ఈ ఎపిసోడ్‌కు నేతృత్వం వహించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్న 'తండేల్'ను బన్ని వాసు నిర్మిస్తున్నారు.

# స్టన్నింగ్ లుక్స్ తో మతిపోగొడుతున్న ప్రియాంక

హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ అభిమానులకు షాకిచ్చింది. ఇన్నాళ్లు అందమైన ట్రెడిషనల్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు గ్లామర్ గేట్స్ ఎత్తేసింది. స్టన్నింగ్ లుక్స్ తో మైండ్ బ్లాంక్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. లేటేస్ట్ స్టైలీష్ డ్రెసింగ్.. ఉంగరాల జుట్టుతో కట్టిపడేస్తోంది. ఇటీవలే సిద్దూ జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన టిల్లు స్క్వేర్ సినిమాలో మెరిసింది. ప్రియాంక జవాల్కర్ 2017లో కలవరమయే సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. అయితే ఈ సినిమా ఈ ముద్దుగుమ్మకు అంతగా గుర్తింపు తీసుకురాలేదు. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన టాక్సీవాలా సినిమాలో మెరిసింది. టాక్సీవాలా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియాంక. దీంతో ఈ అమ్మడుకు ఎక్కువే ఆఫర్స్ వస్తాయనుకున్నారంతా కానీ.. ఆశించిన స్తాయిలో ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం రాలేదు. చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉన్న ముద్దుగుమ్మ ఇటీవలే టిల్లు స్క్వేర్ సినిమాలో కనిపించింది. అటు సినిమాల్లో కనిపించని ఈ అందాల తార నెట్టింట మాత్రం నిత్యం సందడి చేస్తుంది.





# రష్మికలో ఈ టాలెంట్ కూడా ఉందా..?

యానిమల్ సినిమాతో మరోసారి నటిగా ప్రశంసలు అందుకుంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. పుష్ప సినిమాతో శ్రీవల్లి.. యానిమల్ మూవీతో గీతాంజలి పాత్రలతో సినీ ప్రియులను ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వస్తున్న పుష్ప 2లో నటిస్తుంది. అలాగే గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాల్లోనూ నటిస్తుంది. ఇవే కాకుండా కుబేర సినిమా షూటింగ్ లో ఇటీవలే జాయిన్ అయ్యింది రష్మిక. ఓవైపు వరుస సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉన్న రష్మిక.. అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం లేటేస్ట్ ఫోటోస్, వీడియోస్, మూవీ అప్డేట్స్ షేర్ చేస్తుంది. అయితే నటనపరంగానే కాకుండా రష్మికలో మరో టాలెంట్ ఉంది. రష్మిక పాత వీడియో ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది. అందులో నేషనల్ క్రష్ ఆమ్లెట్ వేస్తూ కనిపించింది. ఆమ్లెట్ తయారుచేసే విధానాన్ని వివరిస్తానని చెబుతూ వీడియోను ప్రారంభించింది. నువ్వుల నూనె, నెయ్యి, బచ్చలికూర, పుట్టగొడుగులు టెరియాకి సాస్ వంటి సాధారణ పదార్థాలను ఉపయోగించి ఆమ్లెట్ వేసింది. ఆమ్లేట్ ఎలా వేయాలో చెబుతూ వీడియోను షేర్ చేసింది రష్మిక. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతుండగా.. నేషనల్ క్రష్ వంట చేయడం ఆశ్చర్యంగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. రష్మిక మందన్న ఆమ్లెట్ రెసిపీ చాలా సులభం. ఒక బాణలిలో నువ్వుల నూనె వేసి, మష్రూమ్, టెరియాకి సాస్‌తో పాటు తరిగిన బచ్చలికూరను జతచేయాలి. మిశ్రమాన్ని రెండు నిమిషాలు ఉడికించాలి. గుడ్డులోని తెల్లసొనను తీసి పక్కనపెట్టాలి. డిచేసిన పాన్‌లో కొంచెం నెయ్యి, గుడ్డు సోన వేసి ఉప్పు, కారం పొడి వేయాలి. కూరగాయల మిశ్రమాన్ని ఆమ్లెట్ మీద వేసి మరో రెండు నిమిషాలు ఉడికించాలి.



# సినిమా ఆఫర్లు నిల్ !! దశ తిరిగేదాకా విదేశాలకు టూర్

కొన్ని సిచ్యువేషన్స్‌లో మన చేతుల్లో ఏం లేదంటే ఏం చేయాలో చెప్పనా.. ఛిల్ అవ్వాలి..! జపాన్ సినిమా ఫ్లాపైనా.. అందులో కార్తి చెప్పిన ఈ డైలాగ్ బాగా పేలింది. ఈ డైలాగే ఇప్పుడు శ్రీలీలకు బాగా సెట్టైంది. చేసేందుకు ఏ సినిమా లేకపోవడంతో.. ఛిల్ అవుతున్నారు. దశ తిరిగేవరకు దేశాలు తిరగాలని ఫిక్సయ్యారు శ్రీలీల. ఇంతకీ ఈమె ఏం చేస్తున్నారో తెలుసా..? గతేడాదంతా శ్రీలీలదే.. ముఖ్యంగా 2023 సెకండాఫ్‌లో నెలకో సినిమాలో కనిపించారు ఈ బ్యూటీ. స్కంద, ఆదికేశవ, భగవంత్ కేసరి, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, గుంటూరు కారం ఇవన్నీ 5 నెలల గ్యాప్‌లోనే విడుదలయ్యాయి. గుంటూరు కారం తర్వాతే శ్రీలీల పూర్తిగా ఖాళీ అయిపోయారు. ఈ టైమ్‌ను కాస్త చదువుకు.. ఇంకాస్త ఎంజాయ్‌మెంట్‌కు వాడేస్తున్నారు ఈ డాక్టర్ బ్యూటీ. ఉస్తాద్ భగత్ సింగ్, విజయ్ దేవరకొండ సినిమాలు మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉండటంతో.. ఈ గ్యాప్‌లో కోలీవుడ్‌పై ఫోకస్ చేస్తున్నారు శ్రీలీల ఇప్పటికే అజిత్ సినిమాలో ఈమె పేరు పరిశీలిస్తున్నారు. మరోవైపు విజయ్‌తో కూడా శ్రీలీల నటించబోతున్నారని తెలుస్తుంది. తమిళంలో బిజీ అయ్యేలోపే.. వచ్చిన హాలీడేస్ ఎంజాయ్ చేస్తున్నారు శ్రీలీల. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. ఇప్పుడు ఖాళీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ఈమె ఛిల్ అవుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. స్విమ్మింగ్ పూల్, పంట పొలాలు.. ఇలా ప్రతీచోట హాయిగా సేద తీరుతున్నారు ఈ సుందరి. సమ్మర్ ట్రిప్ తర్వాత మళ్లీ కెరీర్‌పై ఫోకస్ చేయనున్నారు ఈ బ్యూటీ. అప్పటివరకు ఛిల్ అవ్వడమే పనిగా పెట్టుకున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com